# సామెతలూ
# జాతీయాలూ



డా॥ ద్వానా శాస్త్రి

*మన భాషా సంపద:*

# సామెతలూ జాతీయాలూ

**డా॥ ద్వా. నా. శాస్త్రి**

**సూర్య ప్రచురణలు**
హైదరాబాద్

# Samethalu-Jateeyalu

(Proverbs & Idioms)

*by*

**Dr. DWA.NA. SASTRY**
M.A., M.Phil, Ph.D, D.L.

1-1-428, Gandhi nagar
Hyderabad-500 080
cell: 9849 293376

© **Dr. DWA.NA. SASTRY**

*First Edition: 2011*

Rs: రూ: **50/-**

*ప్రతులకు:*
అన్ని ప్రముఖ పుస్తకాల అంగడులు

*డి.టి.పి.*
**లిటరసీ హౌస్, ఆంధ్రమహిళా సభ**
*హైదరాబాదు 500 007*
*ఫోను: 040-2709 8406*

*ముద్రణ సహకారం:*
***తాళ్లపల్లి మురళీధరగౌడు***

*ముఖచిత్రం:*
***శ్రీ అంట్యాకుల పైడిరాజు***

*ప్రచురణ:*
**సూర్య ప్రచురణలు**
37/202, రామ్మోహన్ టవర్స్ హుడా కాంప్లెక్స్,
హైదరాబాదు 500 035, ఫోను: 2404 7889

*ముద్రణ:*
**కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్ హైదరాబాదు**

# అంకితం

**తె**లుగు వెలుగు కోసం

నిత్యం పాటు పడుతున్న

నిజాయితీపరులు

నిరాడంబరులు

విశేషించి

నా శ్రేయోభిలాషి

**శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గార్కి**

# ఓ చిన్నమాట

**మ**న తెలుగు భాష సంపద 'ఇంతింత'కాదు. చెప్పాలంటే "చేట భారతం" అంత వుంది. సామెతలూ, జాతీయాలూ ఆ సంపదలో ఒక భాగం. వీటి మీద ఎందరో పుస్తకాలు రాశారు. సిద్ధాంత గ్రంథాలూ రాశారు. వాటి లోని విశేషాలన్నిటినీ గ్రహించి "సూక్ష్మంలో మోక్షం"లాగా ఈ పుస్తకం రచించాను. ఇదొక "విహంగ వీక్షణం" (A bird's eyeview) మాత్రమే. అయితే అందరికీ అర్థమయ్యేలా, సార్వజనీనంగా వుండాలనీ, సామెతల జాతీయాల వైభవాన్ని 'కరతలామలకం'గా వివరించాలనీ ఈ ప్రయత్నం చేశాను. "చేసింది పోదు, చేయంది రాదు" అనే సామెత ప్రకారం "నేను సైతం" తెలుగు భాషకు ఏదో చెయ్యాలని చేస్తున్నాను. తెలుగు వాడిగా మాతృభాషకు కొంతైనా సేవ చెయ్యాలని ఉడుతా భక్తిగా తెలుగు కోసమే పరిశ్రమిస్తున్నాను అనటం ఉన్నమాటే అవుతుందని గ్రహించమనవి. తెలుగు భాషా సాహిత్యాల పరి రక్షణకి "గాలిలో దీపం పెట్టి దేవుడా, నీ మహత్యం" అనేలా కాకుండా–తెలుగు కోసం "చంద్రుడికో నూలుపోగులా" ఈ పుస్తకం రాశానని విన్నవించుకుంటున్నాను.

ద్వానాశాస్త్రి

# తనివి పలుకులు

గత పది సంవత్సరాలుగా నా సాహిత్య కృషికి సహకరిస్తూ ఆత్మీయతను పంచుతున్న పద్యకవి, సుహృదయులు శ్రీ బి. వి. బంగార్రాజు (విశాఖపట్నం) గార్కి ప్రత్యేక ధన్యవాదాలు

ఈ చిన్న పుస్తకాన్ని పెద్ద మనసుతో స్వీకరించడానికి "ఆ'మోదం' తెలిపిన మాన్యశ్రీ మండలి బుద్ధప్రసాద్ గార్కి కృతజ్ఞతలు.

నా గురించి పరిచయ వాక్యాలు రాసిన ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సలీం గార్కి, పుస్తక రూపశిల్పి తాళ్ళపల్లి మురళీధరగౌడు గార్కి ధన్యవాదాలు.

ముఖచిత్రం ప్రసిద్ధ చిత్రకళాకారులు శ్రీ అంట్యాకుల పైడిరాజుగారిది. ఈ బొమ్మ ఈ పుస్తకానికి సంసిద్ధంగా ఉంటుందని స్వీకరించాను.

**ద్వానాశాస్త్రి**

# సామెతలు

అనగనగా ఒక ఊళ్ళో భార్యాభర్తలు నివసిస్తున్నారు. వాళ్ళకి లేక లేక ఓ కొడుకు పుట్టాడు. తల్లి ఎంతో గారాబంగా పెంచుతోంది. ఏ పని చేసినా సంబరపడి పోయి వాడి తెలివితేటల్ని మెచ్చుకుంటోంది. ఓ రోజున పక్కింటి వారి దొడ్లోంచి తోటకూర దొంగిలించుకు వచ్చాడు. తల్లి 'భలే తెచ్చావురా' అని ఆనందం పట్టలేకపోయింది. తల్లి మెచ్చుకోవటం చూసి ఇలాగే చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ రావటం. తల్లి పొంగిపోవడం జరుగుతూ వచ్చింది. ఓ రోజున వాడికి పెద్ద ఆలోచన వచ్చింది. ఇటువంటి చిల్లర పనులు కాదు–తన గొప్పదనం చూపించాలంటే రాజు గారి ఇంటికే కన్నం వెయ్యాలను కొన్నాడు. రాజ భటులు పట్టుకొన్నారు. రాజు దగ్గరకు తీసుకు వెళ్ళారు. న్యాయవిచారణలో పూర్వం చేసిన దొంగతనాలన్నీ బయట పడ్డాయి. వెంటనే రాజు 'ఉరి శిక్ష'కి ఆదేశించాడు. అప్పుడు తల్లి "నిన్ను మెచ్చుకుంటూ ఎంతపని చేశానురా, తోటకూర ఎత్తుకువచ్చినప్పుడే తప్పురా అనివుంటే బతికేవాడివి గదరా" అంటూ భోరున ఏడ్చింది. 'చేతులు కాలాక ఆకులు పట్టుకోవటం' అంటే ఇదే. ఈ కథనుంచి వచ్చిన సామెతే–

"తోటకూర నాడైనా చెప్ప నైతినిరా కొడుకా!" అన్నది.

ఒక ఊళ్ళో ఓ బ్రాహ్మణుడు కొంచెం మంత్రాలు అవీ నేర్చుకొన్నాడు. పురోహితుడిగా పేరు తెచ్చుకోవాలను కొన్నాడు. ఎందుచేతనో ప్రజలు ఇతనిని లక్ష్య పెట్టలేదు. అందుకని ఆ బ్రాహ్మణుడు ఓ పేరున్న వైద్యుడి దగ్గరకు వెళ్ళి వైద్యం నేర్చుకొన్నాడు. మిత్రులు "వైద్యం నీ కెందుకురా?" అంటే ఇలా సమాధానమిచ్చాడు.– వైద్యం ద్వారా రోగికి నయమై బతికితే వైద్యుడికి ఇవ్వవలసిన డబ్బు ఇస్తారు. ఒక వేళ రోగం ముదిరి మరణించాడనుకో– నా చేతనే 'దినం'

చేయిస్తారు. అప్పుడు వైతరణిని దాటించడానికని గోదానం చేస్తారు. రెండు రకాలుగానూ లాభమే కదా" అన్నాట్ట. ఈ కథ కింది సామెతకు ఆధారం–

*"అటైతే వైద్య కట్నం ఇటైతే వైతరణి గోదానం"*

ఈ సామెతలు ఒక భాషకి జీవనాడి వంటివి. సామెతలు సర్వజనావళికీ ఇష్టమైనవి. "ఏదో సామెత చెప్పినట్టు" అనని వారుండరు. అందుకే "సామెత లేని మాట–ఆమెతలేని ఇల్లు" అన్నారు (ఆమెత అంటే విందు). వేల సంవత్సరాలుగా జనం నోళ్ళలో నలిగి నలిగి 'సామెతలు' గా రూపుదిద్దుకొని స్థిరపడ్డాయి. "సామ్యత" నుంచి సామెత పదం వచ్చిందంటారు. సామ్యం అంటే పోలిక. ఒక సందర్భంలో ఒక దానితో పోల్చి చెప్పటం కనిపిస్తోంది– ఒక బీద తల్లి శుభ్రంగా లేని పాపాయిని నల్లగా ఉన్న పాపాయిని ముద్దు పెట్టుకొని ఆనందిసస్తూ వుంటుంది– అప్పుడనిపిస్తుంది. "కాకిపిల్ల కాకికి ముద్దు" అని. ఇదీ పోలిక. అన్నీ ఇలాగే ఉంటాయని కాదు గానీ ఎక్కువశాతం పోలిక ఆధారంగానే ప్రయోగింప బడతాయి. కొందరు సామెతను 'శాస్త్రం' చెప్పినట్టు అనికూడా అంటారు.

సామెతలు ఎప్పటి నుంచి ఉన్నాయి? అంటే ప్రజలు పుట్టినప్పటినుంచి అనవచ్చు. జానపద సాహిత్యంలో ఓ భాగంగా సామెతల్ని పరిగణిస్తున్నారు. సామెతల్ని ఎవరు సృష్టించారు? అంటే ప్రజలే – అని సమాధానం. పండితులెవరైనా సృష్టించివుంటే 'పంచాగ్ని మధ్యలో ఉన్నట్టు' "తిలాపాపం తలా పిడికెడు" అన్నట్టు, 'కించిత్ భోగం భవిష్యతి' వంటివి ఏ కొన్నో కొద్దిగా వుంటాయి.

"సామెతలు నన్నయ్యగారి భారత రచనకు ముందే ఉండవచ్చును. శ్రీ సంపత్ రాఘవాచారిగారు సామెత అనుపదం మొదట 15వ శతాబ్దంలోని 'ఆంధ్ర వరాహపురాణ' కావ్యంలో ప్రయోగింపబడినదని తెలిపెను" అని డా.టి.వి. రామనరసయ్య తమ సిద్ధాంత వ్యాసంలో పేర్కొన్నారు. నన్నయ్యకు ముందే ఉండవచ్చును కాదు– ఖచ్చితంగా వుంది. ప్రతి దానికి నన్నయ్య కొలబద్దగా స్వీకరించటం సమంజసం కాదు. సాహిత్యంలో ప్రయోగింపబడటం కూడా కొలమానం కాదు. కవిత్వంలో గల సూక్తుల్ని, ఉక్తుల్ని తీసుకొని సామెతలుగా

చెప్పటం కూడా సరికాదు. సామెతలు సంస్కృతీకరింపబడినట్టుగా, ఛందస్సులోకి మార్చినట్టుగా చెప్పాలి.

"గతానుభవాన్ని దృష్టిలో వుంచుకొని, వర్తమానాన్ని ఆలోచిస్తూ భవిష్యత్తునకు వర్తించునది సామెత" అని ఆరుద్ర వ్యాఖ్యానించారు. డా.టి.వి. రామనరసయ్య ఆంగ్లంలో సామెతలను గురించి పలువురు పలికిన నిర్వచనాలను, వ్యాఖ్యానాలను చక్కగా వివరించారు. వాటిలో సముచితమైనవి కొన్ని:

- అనుభవంవల్ల కాని, సమయోచిత ప్రవర్తన వల్లకాని ఏర్పడిన ఒక సత్యంగాను, ఒక్కొక్కప్పుడు అందంగానూ బహుళ ప్రచారాన్ని పొందినదిగాను ఉన్న సుభాషితమే సామెత.
- నీతిదాయకమైన ప్రజల వర్తనను తెలుపునది.
- సామాన్య మానవుల వేదాంత ధోరణిగా వెలువడినది.
- మానవజాతి అనుభవసంపదే సామెతలు.
- కాల పరీక్షలో నెగ్గి ప్రత్యేక ప్రాధాన్యతా ముద్రను కలిగియున్న ప్రాచీన వాక్యాలు సామెతలు .

ఒక జాతి చైతన్యానికి సూచికలాంటివి సామెతలు.

అయితే–విభిన్న, విరుద్ధ ఆలోచనలు గల మహానుభావులూ ఉంటారు గదా! అటువంటి వారు సామెతలన్నీ సత్యాలు కావనీ, అవి పామరత్వాన్ని సూచిస్తాయి, తప్పుడు సమాచారాన్నిస్తాయనీ. సాహిత్యంతో పోల్చినప్పుడు తక్కువ స్థాయివనీ విమర్శించినవారున్నారు. అయితే "ప్రమాదో ధీమతామపి" అన్నట్టు వాళ్ళూ సమాజంగా పరిశీలించ లేదనిపిస్తుంది. సామెతలు తగుమాత్రమే వాడాలనిగానీ, అనవసరంగా కాకుండా సందర్భ శుద్ధిగా వాడాలనీ, పిడుక్కీ బియ్యానికీ ఒకే మంత్రం" అన్నట్టు వాడకూడదనీ వాళ్ళకి స్ఫురించలేదు. ఒక సామెతలోని భావం అన్ని వేళల, అందరిపట్ల వర్తిస్తుందని చెప్పలేం. ఒకే అంశాన్ని రెండు రకాలుగా చెప్పటమూ గమనిస్తాం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1750**

* * *